క్లుప్తంగా

దుర్గమ్మకు పలువురి విరాళాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు శనివారం పలువురు భక్తులు విరాళాలను సమర్పించారు. విజయవాడ రామవరప్పాడుకు చెందిన ఆర్.వెంకట సన్యాసిరావు కుమారుడు విశ్వసాయి హవిష్ అమ్మవారి వివిధ పథకాలకు రూ.3.52 లక్షలు విరాళాలను అందజేశారు. అమ్మవారి అన్నదానానికి రూ.1.50 లక్షలు, మల్లేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధికి రూ.1.02 లక్షలు, అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళాన్ని అందించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన సవ్వాన శ్రీనివాసరావు, బుర్రా రాంబాయిల కుటుంబం సభ్యులు అమ్మవారి అన్నదానానికి రూ.లక్ష విరాళాన్ని, విజయవాడ కొత్తపేట కుమ్మరి వీధికి చెందిన రాంపిళ్ల పద్మజ, వెంకట రమణలు అమ్మవారి అన్నప్రసాదానికి రూ.1,00,116ల విరాళాన్ని ఆలయ అధికారులకు అందించారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. దాతలకు ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

ఉత్సాహంగా బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

నేడు సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు

మార్కాపురంలో పోటీల్లో తలపడుతున్న క్రీడాకారిణులు

మార్కాపురం టౌన్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు)లో 11వ రాష్ట్ర స్థాయి బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీల్లో భాగంగా శనివారం రెండో రోజు లీగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. హెచ్ఎం మునగాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. బాలుర విభాగం లీగ్ దశలో శ్రీకాకుళం జట్టు గుంటూరు జట్టుపై, ఈస్ట్ గోదావరి జట్టు అనంతపురం జట్టుపై, కృష్ణా జట్టు కడప జట్టుపై విజయం సాధించినట్లు హెచ్ఎం తెలిపారు. విశాఖపట్నం జట్టు పశ్చిమ గోదావరి జట్టుపై, కర్నూలు జట్టు విజయనగరంపై, చిత్తూరు జట్టు తూర్పు గోదావరిపై, నెల్లూరు జట్టు కడప జట్టుపై గెలుపొందాయి. గుంటూరు జట్టు ప్రకాశంపై, అనంతపురం జట్టు కృష్ణాపై, శ్రీకాకుళం జట్టు కర్నూలుపై, పశ్చిమగోదావరి జట్టు విజయనగరంపై, గుంటూరు జట్టు కృష్ణాపై, గుంటూరు జట్టు కర్నూలుపై, ఈస్ట్ గోదావరి జట్టు కృష్ణాపై, విశాఖపట్నం జట్టు విజయనగరంపై గెలుపొందాయి.

బాలికల విభాగంలో..

శ్రీకాకుళం జట్టు కడపపై, అనంతపురం జట్టు కృష్ణాపై, నెల్లూరు జట్టు పశ్చిమగోదావరిపై, ఈస్ట్ గోదావరి జట్టు కర్నూలుపై, గుంటూరు జట్టు చిత్తూరుపై, విశాఖపట్నం జట్టు కృష్ణాపై, నెల్లూరు జట్టు విజయనగరంపై, ప్రకాశం జట్టు కడపపై, అనంతపురం జట్టు పశ్చిమగోదావరిపై, శ్రీకాకుళం జట్టు చిత్తూరుపై, గుంటూరు జట్టు కర్నూలు జట్టుపై, అనంతపురం విజయనగరంపై, చిత్తూరు జట్టు కడపపై, కృష్ణా జట్టు పశ్చిమ గోదావరిపై, గుంటూరు జట్టు ఈస్ట్ గోదావరిపై విజయాన్ని సాధించాయి. ఈ చాంపియన్‌షిప్ పోటీలు రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు విజయ శంకర్ రెడ్డి, రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ జట్టు సెలక్షన్ కమిటీ అధ్యక్షుడు మురళి పర్యవేక్షణలో జరిగాయి. ఉమ్మడి 13 జిల్లాల బాల బాలికల జట్లు పాల్గొన్నాయి. ఆదివారం సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయని ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.దామోదర్‌రెడ్డి తెలిపారు. పీవీ కృష్ణారావు, వై.శీనయ్య, శంకర్, చెంచయ్య నాయుడు, కోటేశ్వరరావు, జాహ్నవి ప్రియ, కె.ఓబులేసు, ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, 13 జిల్లాల క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

24 నుంచి స్వర్ణభారత్ ట్రస్ట్‌లో టాలీలో శిక్షణ

గన్నవరం: ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి టాలీ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డాక్టర్ బీవీ రాజు ఫౌండేషన్ ప్రతినిధి అంకమరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 60 రోజుల కాల వ్యవధి కలిగిన టాలీ కోర్సులో బేసిక్స్ ఆఫ్ అకౌంటింగ్, ఫైనాన్సియల్ స్టేట్‌మెంట్, ఆఫీస్ అటోమేషన్ టూల్స్, తెలుగు, ఇంగ్లిష్ టైపింగ్, సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణతో పాటు ఆహారం, వసతి సదుపాయాలను కల్పిస్తామన్నారు. శిక్షణ అనంతరం అభ్యర్థులకు ఉద్యోగ కల్పనతో పాటు ఈ మెటీరియల్, సర్టిఫికెట్లు అందిస్తామని తెలిపారు. బీకాం, బీబీఏ, ఎంకామ్, ఎంబీఏ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ కోర్సుకు అర్హులుగా పేర్కొన్నారు. వివరాలకు 91000 33552, 93466 07845 నంబర్లను సంప్రదించాలని కోరారు.

అద్దాలు పడి లారీ డ్రైవర్ మృతి

మృతుడు గుంజి రాజేష్

లక్ష్మీపురం(గుంటూరు): భవనంపైకి అద్దాలు చేరవేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు అద్దాలు పడి లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటనపై శనివారం అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ రాణిగారితోటకి చెందిన గుంజి రాజేష్(33) లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తుంటాడు. గుంటూరు నగరంలోని నాయుడుపేట 2వ లైన్‌లో నిర్మాణంలో ఉన్న భవనం కోసం అద్దాలు లారీలో తీసుకువచ్చారు. అద్దాలు భవనం పైఅంతస్తుకు చేరవేస్తుండగా తాడు తెగి లారీ డ్రైవర్ రాజేష్‌పై పడి తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న భార్య గుంజి జ్యోతి గుంటూరుకు చేరుకుని భర్త మృతదేహం వద్ద కన్నీటి పర్యంతమైంది. అరండల్‌పేట పోలీసులు ఘటనా ప్రదేశానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య జ్యోతి అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా సహస్ర గళ భగవద్గీత పారాయణం

మైలవరంలో పారాయణం చేస్తున్న భక్తులు

మైలవరం: మైలవరంలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సహస్ర గళ భగవద్గీత పారాయణ కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి సంపూర్ణ భగవద్గీత పారాయణ మహాయజ్ఞంలో భాగంగా ద్వారకా తిరుమల దేవస్థానాల చైర్మన్ ఎస్వీ సుధాకరరావు ప్రోత్సాహంతో కార్యక్రమం నిర్వహించామని నిర్వాహకులు వి.బాలాజీ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లాల నుంచి 800 మంది పారాయణ సభ్యులు పాల్గొన్నారు. ద్వారకా తిరుమల దేవస్థానాల వంశపారంపర్య ధర్మకర్త ఎస్వీ నివృతరావు ఆధ్వర్యంలో పాల్గొన్న వారందరికీ అల్పాహారం, భోజనం ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మైలవరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బయన శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ సభ్యులు జాస్తి వెంకటేశ్వరరావు, అలమూరు చంద్రశేఖరరావు, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా స్థానిక వినాయకుని దేవాలయం నుంచి శోభాయాత్ర జరిగింది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలకు ఐద్వా నేత మృతదేహం దానం



తిరువూరులో రవికుమారి మృతదేహానికి నివాళులర్పిస్తున్న స్వామిదాసు, సీపీఎం నాయకులు

తిరువూరు: అనారోగ్యంతో మృతిచెందిన మహిళా సంఘ నాయకురాలు మేకల రవికుమారి(56) మృతదేహాన్ని ఆమె కుటుంబసభ్యులు శనివారం మంగళగిరి ఎన్ఆర్ఐ వైద్యకళాశాలకు దానమిచ్చారు. ఈ మేరకు ఆమె భర్త, సీనియర్ న్యాయవాది, సీపీఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్ సమ్మతితో వైద్యులు రవికుమారి మృతదేహాన్ని ప్రత్యేక వాహనంలో ఎన్ఆర్ఐ ఆస్పత్రికి తరలించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి డీవీ కృష్ణ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు, సీపీఎం రాష్ట్ర నాయకులు బీఆర్ తులసీరావు, స్థానిక నాయకులు రవికుమారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరువూరు కోర్టు న్యాయమూర్తి సింధూర, పలువురు న్యాయవాదులు రవికుమారి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

పటమటలో చైన్ స్నాచింగ్

పటమట(విజయవాడతూర్పు): మార్నింగ్ వాకింగ్‌కు వెళ్లిన ఓ గృహిణి మెడలో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు బంగారు ఆభరణాలు లాక్కెళ్లిన ఘటన పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణలంక బాలాజీనగర్‌కు చెందిన కాపవరపు కుమారి ప్రతి రోజూ చెన్నై –కోల్‌కతా 16వ నంబర్ జాతీయ రహదారి సర్వీస్‌రోడ్డులో రామలింగేశ్వరనగర్ వరకు మార్నింగ్ వాకింగ్‌కు వెళ్తారు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం కూడా మార్నింగ్ వాకింగ్‌కు వెళ్లగా రామలింగేశ్వరనగర్ కట్టపై నీలవేణి రోడ్డు వద్ద కొంతమంది దుండగులు అడ్డగించి, ఆమె వద్ద ఉన్న నగలను ఇవ్వమని, లేదంటే చంపుతామని బెదిరించారు. మెడలో ఉన్న బంగారు నానుతాడు, రూపులు, మంగళసూత్రం మొత్తం కలిపి 32 గ్రాముల నగలను బలవంతంగా తనను కిందపడవేసి లాక్కెళ్లారని బాధితురాలు పటమట పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పటమట పోలీసులు కేసు నమోదు చేశారు.

ఏపీ సచివాలయంలో ఉద్యోగం పేరుతో మోసం

పటమట(విజయవాడతూర్పు): తనకు ప్రభుత్వంలో పలుకుబడి వారున్నారని, ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఉద్యోగం ఇప్పిస్తానని నగదు తీసుకుని మొహం చాటేసిన వ్యక్తిపై పటమట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెంజిసర్కిల్ సమీపంలోని నారా చంద్రబాబునాయుడు కాలనీకి చెందిన బోయళ్ల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి అక్కడే నివాసం ఉంటున్నారు. ఆయన బంధువు కె.శ్రీహర్షకు అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఉద్యోగం ఇప్పిస్తానని అదే ప్రాంతానికి చెందిన కొచ్చర్ల వెంకటరమణ అలియాస్ రమాదేవి మాయమాటలు చెప్పింది. రమాదేవి మాటలను నమ్మిన శ్రీహర్ష ఏపీ సచివాలయంలో ఉద్యోగం కోసం 2025 నవంబర్ 29 నుంచి డిసెంబర్ 15 వరకు పలు దఫాలుగా బ్యాంకు ఎకౌంట్‌కు, ఫోన్‌పే ద్వారా మొత్తం రూ.8,19,987 చెల్లించింది. నమ్మకం కలిగేందుకు నగదు తీసుకున్న అనంతరం రమాదేవి శ్రీహర్ష నుంచి విద్యార్హతలు, అనుభవ ధ్రువపత్రాలను కూడా తీసుకుని తర్వాత ఎలాంటి సమాచారం ఇవ్వకపోవటంతో అనుమానం వచ్చిన శ్రీహర్ష ఆమెను ఇంటి వద్ద ప్రశ్నించగా దుర్భాషలాడుతూ, చంపేస్తానంటూ బెదిరించినట్లు ఫిర్యాదులో తెలిపారు. దీంతో శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

17న ఇండస్ట్రియల్ బిజినెస్ మీట్

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో పారిశ్రామిక, వ్యాపార రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ నెల 17వ తేదీన కలెక్టరేట్‌లో ఇండస్ట్రియల్ బిజినెస్ మీట్‌ను నిర్వహిస్తున్నట్లు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్ నుంచి పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి వీడియో సందేశం ద్వారా మాట్లాడుతూ.. కొత్తగా వ్యాపారం ప్రారంభించాలని భావిస్తున్న ఔత్సాహికులు, ఇప్పటికే వ్యాపారాలు నిర్వహిస్తూ వివిధ సమస్యలు ఎదుర్కొంటున్న పారిశ్రామికవేత్తలు ఈ సమావేశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్త వ్యాపారం ప్రారంభించేందుకు ప్రభుత్వ సహాయం, అనుమతులు, ఇతరశాఖల నుంచి అవసరమైన సహకారం కావాల్సిన వారు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చన్నారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. జిల్లాలోని వ్యాపారం చేయాలని ఆసక్తి ఉన్న ఇతర ప్రాంతాల వారు హాజరుకావాలన్నారు 99890 92288 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 7708 227 771

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్)** వారికి **ఋణగ్రహీత: శ్రీ కుర్మా సొలోమోన్ రాజ్,** తండ్రి : కుర్మా మోసెస్, డోర్ నెం.21-11-61/ఎ, జి-3, ఎమ్ఎస్ టవర్స్, 3వ లైన్, ఎస్‌బిఐ ఎటిఎమ్ ప్రక్కన, మధురా నగర్, విజయవాడ - 520003, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **హామీదారు: శ్రీమతి శిరీష కుర్మా,** భర్త : కుర్మా మోసెస్, డోర్ నెం.21-11-61/ఎ, జి-3, ఎమ్ఎస్ టవర్స్, 3వ లైన్, ఎస్‌బిఐ ఎటిఎమ్ ప్రక్కన, మధురా నగర్, విజయవాడ - 520003, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. వారు **డిమాండ్ నోటీసు తేది. 16-06-2025** ప్రకారం **తేది.11-06-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.1,41,44,269/-** (అక్షరాల ఒక కోటి నలభై ఒక్క లక్షల నలభై నాలుగు వేల రెండు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది.12.06.2025** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.22-10-2026**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు

లోగడ కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన, విజయవాడ, భవానీపురం, రీ.సర్వే నెం.44/1రు, ప్లాటు నెం.43రు, అసెస్మెంటు నెం.1073033049, డోరు నెం.76-14-228/3ఎరు దాఖలా చ.గ.289.0లు స్థిరాస్తి డాక్యుమెంట్ నెం.9922/2023, తేది.09.08.2023, విజయవాడ ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ కుర్మా సొలోమోన్ రాజ్, తండ్రి : శ్రీ మోసెస్ గారికి చెందినది. **హద్దులు : తూర్పు** : ప్లాటు నెం.34రు దాఖలా ఆస్తి, **దక్షిణం** : ప్లాటు నెం.42రు దాఖలా ఆస్తి, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం.44రు దాఖలా ఆస్తి. **ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.289.0లు లేక చ.మీ.241.169ర్లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి ఆర్.సి.సి. డాబా కట్టడములతో సహాయున్నూ, అన్నీ ఫిక్చర్స్ మరియు ఫిట్టింగ్స్ మరియు అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలదు. Google Coordinates: 16.533611; 80.594917**

రిజర్వు ధర : రూ.1,66,14,000/- ధరావత్తు : రూ.16,61,400/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఇ-వేలం తేదీ : 22-10-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:15-09-2026 నుండి 21-10-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు స్టేటటరీ/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 10-09-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank, Ph:8104779170

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

(Appendix-IV-A)(See Proviso to rule 8(6))

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే** స్వాధీనం **తీసుకొనబడిన** బ్యాంక్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ పేర్కొన్న స్థిరాస్తిని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి పడిన దిగువ తెలిపిన బకాయిలు మొత్తం + వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను **'ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నదో అలాగే" పద్ధతిలో తేది:29-09-2026**న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

క్రింది క్లాజ్ 7ప్రకారం వేలం ముగిసే సమయానికి ముందుగా ఇఎండి మొత్తాన్ని జమ చేసి సంబంధిత ఆస్తి ఐడితో లింక్/మ్యాప్ చేయాలి. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు, ఇఎండి మొత్తాన్ని సంబంధిత ఆస్తి ఐడితో ముందుగానే జమచేసి లింక్/మ్యాప్ చేయడం మంచిది.

ఇ-వేలం తేది&సమయం: 29-09-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు

ఋణగ్రహీతలు / హామీదారులు / సహ ఋణగ్రహీతలు, బకాయి మరియు రిజర్వుధర, ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: ఋణగ్రహీతలు : 1.మెస్సర్స్ శ్రీ లక్ష్మీ సెలక్షన్స్, షాపు నెం.120, వస్త్రలత కాంప్లెక్స్, విజయవాడ-1, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001. **2.కుమారి మేడ లీలా కుమారి (ప్రొప్రయిటర్),** డి.నెం.60-6-3, ఫ్లాట్ నెం.ఎఫ్-1, 1వ అంతస్తు, కార్తికేయ రెసిడెన్సీ, 3వ లేన్, సిద్ధార్థ నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008. **3.శ్రీమతి మేడ నాగ వెంకట సుజాత,** భర్త: వెంకట రాజేంద్ర ప్రసాద్, ఫ్లాట్ నెం.ఎఫ్-1, 1వ అంతస్తు, కార్తికేయ రెసిడెన్సీ, 3వ లేన్, సిద్ధార్థ నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008. **4.శ్రీ మేడ వెంకట రాజేంద్రప్రసాద్,** తండ్రి: సత్యనారాయణ, ఫ్లాట్ నెం.ఎఫ్-1, 1వ అంతస్తు, కార్తికేయ రెసిడెన్సీ, 3వ లేన్, సిద్ధార్థ నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008.

బకాయి మొత్తం: తేది.30-06-2026 నాటికి రూ.3,62,79,459.05 పై + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ఆస్తుల వివరములు: ఆస్తి నెం.1: షెడ్యూల్-ఎ: ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పటమట, సిద్ధార్థ టెక్నికల్ నగర్, ఆర్ఎస్ నెం.18/2లోని 314.3 చ॥గ॥లు ఎక్కువ విస్తీర్ణంలో పాత డినెం.15-33, ప్రస్తుత డి.నెం.60-6-3, పాత అసెస్‌మెంట్ నెం.1046, తదుపు అసెస్‌మెంట్ నెం.34426, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.263110తో గల 63.00 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటాతో గల ఇంటి స్థలం యావత్తు ఆస్తి. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.8199/2015) తేది: 23.12.2015** ప్రకారం). **హద్దులు: తూర్పు** : మున్సిపల్ రోడ్డు - 40.98 అ॥లు, **దక్షిణం** : లాన్ శర్మ మరియు గిరిజగార్ల ఆస్తి - 69 అ॥లు, **పడమర** : స్నేహ సుధ అపార్ట్‌మెంట్ వారి ప్రహరీ గోడ - 40.98 అ॥లు, **ఉత్తరం** : సమయం వెంకట స్వామి గారి ఆస్తి-69.0 అ॥లు.
షెడ్యూల్-బి: షెడ్యూల్-ఎ ఆస్తిలోని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అప్రూవ్డ్ ప్లాన్ నెం.54/2023, జి-6-2603/2013 ప్రకారం నిర్మితమైన కార్తికేయ రెసిడెన్సీ, క్రింది అంతస్తులోని 1690.0 చ॥అ॥లు ప్లింత్ ఏరియా, 422.5 చ॥అ॥లు కామన్ ఏరియా మరియు 150.0 చ॥అ॥లు పార్కింగ్ ఏరియాతో డ్రైనేజీ, వాటర్, దారులు మరియు మెట్లు మొదలగువాటితో గల ఫ్లాట్ నెం.ఎఫ్-1 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : లిఫ్ట్, మెట్లు మరియు కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై,

రిజర్వు ధర: రూ.1,07,50,000/-, ధరావత్తు: రూ.10,75,000/-, బిడ్ పెంపుదల : రూ.1,10,000/-

ఆస్తి నెం.2: షెడ్యూల్-ఎ: కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ పరిధి, కంకిపాడు గ్రామ పంచాయితీ మరియు మండలం, కంకిపాడు గ్రామం, సమీప డోర్ నెం.1-18, ఆర్ఎస్ నెం.75/1, సబ్-డివిజన్ తరువాత ఆర్ఎస్ నెం.75/1బిలోని ఎ.0.56 సెంట్లు మరియు ఆర్ఎస్ నెం.82/1 సబ్‌డివిజన్ తరువాత ఆర్ఎస్ నెం.82/1సిలోని ఎ.0.44 సెంట్లు మొత్తం ఎ.1.00 సెంట్లులో ఎ.0.03 సెంట్లు రోడ్డు ఎక్స్‌టెన్షన్ కొరకు పోగా ప్రస్తుతం ఉన్న మొత్తం 4694.8 చ॥గ॥లు భూమి యావత్తు ఆస్తి. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.5168/2013) తేది: 19.07.2023 ప్రకారం). హద్దులు: తూర్పు** : బయ్యాన వెంకట సాంబశివరా మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం** : సరనాల కమల కుమారి గారి ఆస్తి కొంతమేర మరియు బయ్యా వెంకట సాంబశివరావు గారి ఆస్తి కొంతమేర, రోడ్డు, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : ఈ ఆస్తికి మరియు ఇతరుల ఆస్తికి మధ్యగల పంట బోదె
ఈ నాలుగు హద్దుల మధ్య గల విస్తీర్ణం 4694.8 చ॥గ॥లు లేదా 3925.46 చ॥మీ॥ల స్థలం అందు 46.94 చ॥గ॥లు లేదా 39.25 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం.
షెడ్యూల్-బి: షెడ్యూల్-ఎ ఆస్తిలోని "వైష్ణవి ఎన్‌క్లేవ్" అనే పేరుతో నిర్మితమైన అపార్ట్‌మెంట్ మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.402. **హద్దులు: తూర్పు** : లిఫ్ట్, మెట్లు మరియు కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : కారిడార్, **ఉత్తరం** : కారిడార్.
ఈహద్దులలో 756 చ॥అ॥లు ప్లింత్ ఏరియా మరియు 167 చ॥అ॥లు కామన్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥లు కార్‌పార్కింగ్ ఏరియాతో వుడెన్, ఐరెన్ ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిటింగ్స్, కరెంట్ సర్వీస్, కరెంట్ డిపాజిట్ వంటి సదుపాయాలతో అన్ని ఈజీమెంట్ హక్కులతో కలదు.

రిజర్వు ధర: రూ.24,50,000/-, ధరావత్తు: రూ.2,45,000/-, బిడ్ పెంపుదల : రూ.25,000/-

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినంతవరకు ఏవైనా ఎన్‌కంబరెన్స్ వివరాలు ఉంటే : సెక్యూర్డ్ క్రెడిటార్ దృష్టికి వచ్చిన మేరకు ఏమీ లేదు. **అయినప్పటికీ, కాబోయే బిడ్డర్లు తమ బిడ్‌లను సమర్పించే ముందు టైటిల్, రెవెన్యూ రికార్డులు, మున్సిపల్ రికార్డులు, చట్టబద్ధమైన బాధ్యతలు, పన్నులు, సెస్సులు, ఛార్జీలు, క్లెయిమ్‌లు, ఎన్‌కంబరెన్స్ మరియు ఏవైనా వ్యాజ్యాలకు సంబంధించి స్వయంగా తమ స్వతంత్ర విచారణను నిర్వహించుకోవాలని సలహా ఇవ్వడమైనది. సెక్యూర్డ్ క్రెడిటార్ దృష్టిలో లేనీ లేదా వారి వద్ద అందుబాటులో ఉన్న రికార్డులలో ప్రతిబింబించని ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు, బాధ్యతలు, చట్టబద్ధమైన బకాయిలు లేదా మూడవ పక్షపు క్లెయిమ్‌లకు సెక్యూర్డ్ క్రెడిటార్ ఎటువంటి బాధ్యత వహించరు.**

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ https://www.unionbankofindia.bank.in/auction-property/viewauction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **డీలింగ్ ఆఫీసర్: శ్రీ ఎన్. గిరీష్ ప్రసాద్, 9573621034 మరియు శ్రీ గోపీకృష్ణ, చీఫ్ మేనేజర్, 8074945928 లేదా అధీకృత అధికారి అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ: శ్రీ చందన్ శర్మ, 7382994042 & Mail ID : arb.vijayawada@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం

ఈ నోటీసు ప్రకటన పైన తెలిపిన లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 10.09.2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడివాడ బ్రాంచి (55340)

10-137, గ్రౌండ్ ఫ్లోర్, ఏలూరు రోడ్డు, గుడివాడ-521301.
ఫోన్: 9573570272, ఈ-మెయిల్:
ubin0555347@unionbankofindia.bank.in

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 & 9 సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **గుడివాడ బ్రాంచి (55340)** కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.29.09.2026**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం : 29.09.2026, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు
(10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. మెస్సర్స్ శ్రీ వైష్ణవి ఆగ్రో ప్రొడక్ట్స్ (ఋణగ్రహీత), డి.నెం 1-997, పార్క్ రోడ్, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503. **2. మెస్సర్స్ శ్రీ వైష్ణవి ఆగ్రో ప్రొడక్ట్స్ (ఋణగ్రహీత),** కేరాఫ్ ది కృష్ణవేణి ఆగ్రో-ఆయిల్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం 2-1 & 2-1ఎ, మల్లాయపాలెం, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301. **3. శ్రీమతి లైలా రాణి మోతుకూరి** (వారసురాలు - లేట్ శ్రీ శ్రీనివాసరావు మోతుకూరి గారి భార్య - భాగస్వామి), భర్త: శ్రీనివాసరావు మోతుకూరి, ఫ్లాట్ నెం. 305, రిడ్జ్ గ్రాండ్యూర్ అపార్ట్‌మెంట్, రోడ్ నెం. 2, సి.టి.ఓ కాలనీ, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520007. **4. కుమారి శ్రీ వైష్ణవి మోతుకూరి** (వారసురాలు - లేట్ శ్రీ శ్రీనివాసరావు మోతుకూరి గారి కుమార్తె - భాగస్వామి), తండ్రి: శ్రీనివాసరావు మోతుకూరి, ఫ్లాట్ నెం. 305, రిడ్జ్ గ్రాండ్యూర్ అపార్ట్‌మెంట్, రోడ్ నెం. 2, సి.టి.ఓ కాలనీ, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520007. **5. శ్రీ లిత్వేష్ ఆదిత్య మోతుకూరి** (వారసుడు - లేట్ శ్రీ శ్రీనివాసరావు మోతుకూరి గారి కుమారుడు - భాగస్వామి), తండ్రి: శ్రీనివాసరావు మోతుకూరి, ఫ్లాట్ నెం. 305, రిడ్జ్ గ్రాండ్యూర్ అపార్ట్‌మెంట్, రోడ్ నెం. 2, సి.టి.ఓ కాలనీ, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520007. **6. శ్రీ లిత్వేష్ ఆదిత్య మోతుకూరి (భాగస్వామి),** తండ్రి: శ్రీనివాసరావు మోతుకూరి, ఫ్లాట్ నెం. 305, రిడ్జ్ గ్రాండ్యూర్ అపార్ట్‌మెంట్, రోడ్ నెం. 2, సి.టి.ఓ కాలనీ, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520007

బకాయి మొత్తం: తేది **30.06.2026** నాటికి **రూ. 5,28,43,048.72** (అక్షరాలా ఐదు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల నలభై మూడు వేల నలభై ఎనిమిది రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే) మరియు దానిపై అదనపు వడ్డీ, ఖర్చులు/ఛార్జీలతో సహా నేటి తేది వరకు.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, మంగళగిరి పట్టణం, సబ్ రిజిస్ట్రీ లోని మంగళగిరి ఎస్.ఆర్.ఓ, పోస్ట్ ఆఫీస్ రోడ్డు, డి.నెం. 1-997/ఏ సమీపాన, ఆర్.ఎస్.నెం. 283/ఏ1 లో గల మొత్తం 2385 చ.గజములలో శ్రీ మోతుకూరి శ్రీనివాసరావు (మేనేజింగ్ పార్ట్‌నర్) పేరున గల 1748 చ.గజముల (వాస్తవం ప్రకారం), 1882.665 చ.గజముల (స్కెచ్ ప్రకారం) నివాస ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** మోతుకూరి శ్రీనివాసరావు గారి ద్వారా తడిగిరి అనిల్ కుమార్ మరియు ఇతరులకు అమ్మబడిన స్థలం, **దక్షిణం:** పరం బి పాటిల్ శివ దాస్ గారి యొక్క ఆస్తి, **మళ్ళీ తూర్పు:** పరం బి పాటిల్ శివ దాస్ గారి యొక్క ఆస్తి, **మళ్ళీ దక్షిణం:** కావేటి కోటయ్య గారి యొక్క ఆస్తి, **మళ్ళీ తూర్పు:** కావేటి కోటయ్య గారి యొక్క ఆస్తి, **మళ్ళీ దక్షిణం:** గోనుగుంట రాఘవులు గారి యొక్క ఆస్తి, **పడమర:** ఈ ఆర్.ఎస్.నెం లోని బజార్, **ఉత్తరం:** ఈ ఆర్.ఎస్.నెం లోని బజార్, **మళ్ళీ పడమర:** ఈ ఆర్.ఎస్.నెం లోని బజార్, **మళ్ళీ ఉత్తరం:** రోడ్డు.
తనఖా భారాలు: లేవు.

రిజర్వు ధర (రూ.) : రూ. 4,82,00,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 48,20,000/- లక్షలు, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 2,00,000/-

విక్రయం గురించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **https://www.unionbankofindia.bank.in/auction-property/viewauction-property.aspx. or https://baanknet.com.** లో అందించిన లింక్‌ను సందర్శించండి.

తేది: 02.09.2026 అధీకృత అధికారి
ప్రదేశము: గుడివాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940 [B-779870]

■ 10th & ఇంటర్ ఫెయిల్ అయ్యారా! అక్టోబర్‌లో ఎగ్జామ్‌లో పాస్ అవ్వండి ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా Degree, PG, MBA, MCA, భవ్య అకాడమీ, (Since: 2001). ✆ 99486 65678 [B-65]

Real Estate

■ గొల్లపూడి, రాయనపాడు పరిసర ప్రాంతాలలో మీ ప్లాట్లు, పొలాలు, స్థలాలు కొనదలిచిన / అమ్మదలిచిన వారు సంప్ర: ✆ 91776 22242 [B-3386]

■ రేణుకా శ్రీ & భూ వరాహ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ G.కొండూరు. అన్ని రకాల స్థలాలు & పొలాలు అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: 99495 83868. లేడీ టెలీకాలర్స్ కావలెను. [B-1317208]

■ కోర్టుకేసులు, కబ్జాలభూములు పరిష్కరిస్తాం. లీగల్ హైయర్ సర్టిఫికెట్ సర్వీసెస్. ప్లాట్ రిజిస్ట్రేషన్ సమస్యలు క్లియర్ చేస్తాం. అడ్వకేట్, ఏజెంట్స్ వెల్కమ్. 7674983232 HYD [HA-19077]

FLAT FOR SALE

■ 2 BHK ఫ్లాట్స్-39 లక్షలు-AT సెమీ గేటెడ్ కమ్యూనిటీ నందు 1170 S.ft. ఈడుపుగల్లు టు మచిలీపట్నం హైవేకి అతి దగ్గరగా కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం. ✆ 94944 76303, 98480 55344 [B-304]

■ విజయవాడ, రమేష్ హాస్పిటల్ రోడ్ LIC కాలనీలో లగ్జరీ 3 BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో అమ్మకానికి కలవు. సంప్ర : ✆ 90305 06249 [B-287]

■ VJA మధురానగర్ ట్రెండ్‌సెట్ మెడోస్ గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్, జిమ్‌లతో 3 BHK వెస్ట్‌ఫేస్ లగ్జరీ ఫ్లాట్ అమ్మకము. No GST. ✆ 98668 66666 [B-307]

HOUSE FOR SALE

■ విజయవాడ కంకిపాడు-పునాదిపాడు శ్రీసిటీ లెజెండ్ ప్రక్కన తూర్పు ఫేస్, 168 చ.గ. లలో ఇండిపెండెంట్ బిల్డింగ్స్ గృహప్రవేశనము నకు సిద్ధంగా కలవు. ✆ 96188 96669, 94417 15911 [B-1320723]

COMMERCIAL LAND FOR LEASE

విజయవాడ వెస్ట్ బైపాస్ లో - (గన్నవరం - గొల్లపూడి వైపు) టోల్ ప్లాజా దగ్గరలో, ప్రైమ్ లొకేషన్‌లో ఉన్న 650 చదరపు మీటర్ల స్థలం లీజ్‌కు కలదు.
☛ లొకేషన్: ఇంద్రకీలాద్రి ఎనర్జీ స్టేషన్ (HPCL పెట్రోల్ బంక్) వెనుక వైపు
☛ విస్తీర్ణం: 650 Sq. Mtrs
☛ వాణిజ్య అవసరాలకు అనుకూలమైన ప్రైమ్ లొకేషన్
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
✆ 91823 07717 91000 57793

■ తాడిగడప, STBL కాలనీ, 2వ రోడ్డు, ప్లాట్ నెం: 35, W/F, 170 గ॥లలో 2 BHK ఇండిపెండెంట్ హౌస్ సేల్. SBI లోన్ అప్రూవ్డ్. ✆ 94403 73111, 88853 73111 [B-301]

■ తక్కువ ధరలో VJA ముత్యాలంపాడులో 100 చ॥గ॥లలో గ్రౌండ్+ఫస్ట్ ఫ్లోర్‌తో 2 BHK ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకం. ✆ 92464 77552, 96032 70714 [B-369]

■ విజయవాడ, 1 టౌన్, కట్టావారి వీధిలో పడమర ఫేసింగ్ 181 చ॥గ॥లలో నిర్మించిన పాత ఇంటి స్థలం అమ్మకం. సంప్రదించండి ✆ 99851 30551 [B-2971]

■ Indp Commercial Building, G+1, 200 Sq. Yds, 2 Shutters, 1st Floor 3 Shutters, W/F, At Vuyyur Shivalayam Road, Opp: Karur Vysya Bank, Rs-1.5cr. Ph: 7013624082. [HA-1651]

LAND FOR SALE

■ త్వరలో నిర్మించబోయే వైకుంఠపురం దాములూరు బ్యారేజికి ఎగువన గని ఆత్కూరులో 40 ఎకరాలు లంకభూమి అమ్మబడును. ఎకరం 20 లక్షలు. ✆ 99491 77050 [B-801452]

■ Guntur Chowdavaram, Nr. NH Road, SBI Back side, Opp. RVR Engg. College, 2.05 Acers W/F Developmed area. Urgent Sale. Ph : 98851 80930 [V- 7018]

PLOT FOR SLE

■ గొల్లపూడి, జూపూడి, ఇబ్రహీంపట్నం, కంచికచర్ల పరిసర ప్రాంతాలలో 100 నుండి 1000 గజాలు ఇంటికి గాని or గోడౌన్‌లకు గాని అనువైన ప్లాట్లు అమ్మకానికి కలవు. ✆ 91776 22242 [B-3385]

■ విజయవాడ, గొల్లపూడి, పశువుల హాస్పిటల్ దగ్గర, రోడ్ పక్కనే ఉన్న (కార్నర్ లో) 121 గజాల ఖాళీ స్థలము అమ్మకానికి కలదు. ✆ 90300 66789 [B-1317291]

TO-LET COMMERCIAL

■ Shops / Godown availabe for rent. East facing entrance and north facing 3 shops, measuring each 12x21, located at BRP Road, Beside ICICI Bank, Islampet, Vijayawada. ✆ 98497 23840 [B-683]

Services

BUSINESS OFFER

■ AI POWERED BOT SERVICE For MT5. 100% Fully Automatic gold Trading. www.eagoldpro.com (required partners also) Call : 9030402605 [H-805615]

Wanted

■ చిగురు విద్యాలయం నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న లేడీ అకౌంటెంట్ కావలెను. అర్హత. B.Com, గాంధీనగర్, విజయవాడ-3. ✆ 91107 84102 [B-1317297]

■ హెల్పర్స్ కావలెను. గాంధీనగర్, బాబాయి హోటల్ దగ్గర ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేయుటకు బైండింగ్ అనుభవం గల లేడీ హెల్పర్స్ కావలెను. ✆ 95424 50878 [B-330]

■ విజయవాడలో Eeco & Omni అంబులెన్స్‌లు నడుపుటకు అనుభవం గల డ్రైవర్లు కావలెను. సంప్రదించండి. ✆ 9297 108 108 [B-803442]

■ NTR జిల్లా కంచికచర్ల పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్ జీ. 15500/- & సూపర్వైజర్ . జీతం: 18000/- కావలెను. డ్యూటీ: 12 గం. Contact: 99667 07846 [B-803443]

■ MG రోడ్‌లోని మా ఆఫీస్ నందు అకౌంటెంట్ (సీనియర్ & జూనియర్స్) 2 వీలర్ ఉన్న ఆఫీస్ బాయ్ & అనుభవం ఉన్న సేల్స్ గర్ల్స్ కావలెను. సంప్ర॥ 97041 08079 [B-803444]

■ ప్రముఖ ఆఫీస్ నందు వర్క్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Sal : 15-20K మరియు డెలివరీ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. సంప్ర :✆ 73868 57799 [B-302]

■ మల్టీకలర్ ఆఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేయుటకు మల్టీకలర్ డిజైన్స్ చేయుటకు 3 సం॥ల అనుభవం కలిగిన డిజైనర్ కావలెను. జీతం: 20 వేలు. సంప్రదించండి : ✆ 99634 73999 [B-70]

■ మొగల్‌రాజ్‌పురం, మ్యాన్‌పవర్ ఆఫీసులో కష్టమర్స్‌తో మాట్లాడుతూ వర్కర్స్‌తో పనిచేయిస్తూ, ఆఫీస్ సూపర్‌వైజర్ (M) కావలెను ✆ 78158 35561 [B-303]

■ వృద్ధులను చూసుకొనుటకు ఆడవారు మరియు మగవారు కావలెను. ఆకర్షణీయమైన జీతము ఇవ్వబడును సంప్ర : ✆ 94944 34629 [B-72]

■ విజయవాడలో HDFC లైఫ్ ఇన్సూరెన్సుకు ABM'S కావలెను. ఇన్సూరెన్సులో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. వ: 25 - 40Yrs జీతం: 5L-7L + Inc.Ph ✆ 78937 44995 [B-305]

■ బెంజిసర్కిల్, నిడమానూరులలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ Male కావలెను. Qul : 10th, Age : 25-45 సం॥, 12 గం॥, 8 గం॥ డ్యూటీ. ✆ 98853 26279 [B-285]

■ Wanted Any Graduate to work as a Back end in Vijayawada location. Interested persons (male only). Contact no 70135 11502 or mail to kowthahr@gmail.com [B-297]

■ ఆటోమొబైల్ షాప్ నందు పని చేయుటకు 10th చదివిన బాయ్స్ కావలెను మంచి జీతం. సంప్ర. Old Autonagar Vja . ✆ 99491 64430 [B-803437]

■ ప్రముఖ బ్యాంకింగ్ రికవరీ ఏజెన్సీ Nuzividuలో పని చేయుటకు Field Executive కావలెను (Sal 15K-20K) + Inc. ✆ 81869 20294, 88854 54918 [B-779766]

■ Wanted Unloaders/ helpers.Age: 18 to 45. Good salary + 8 hrs duty + ESIC + EPF + 4 W/O's. Free job. ✆ 7396128206, 9100028528 [G-479]

■ FMCG ఫుడ్ ప్రొడక్ట్ విజయవాడ డిస్ట్రిబ్యూషన్ పాయింట్‌కి వ్యాన్ డ్రైవర్స్ మరియు ఆఫీసు హెల్పర్స్ Male / Female. కావలెను. ✆ 80198 07765 [G-11038]

■ ఒమెగా హోంకేర్‌లో వృద్ధులు, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి/వంటపని చేయుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ: 20K. Ph: 8977639663/ 8977639662. [HA-796295]

■ Hyd టిఫిన్ సెంటర్‌లో (Only young) స్టాల్ బాయ్స్, Exp: సూ॥వైజర్స్ & స్టాఫ్‌ను సప్లై చేసే ఏజెంట్లు కావలెను.(12 hrs-18వేలు)+భోజన వసతి.9666934949,8328220676,7981272445 [H-821140]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.